కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదు


మహబూబాబాద్ రూరల్: ప్రచారంలో మాట్లాడుతున్న మురళీనాయక్


మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

● ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని కచ్చితంగా అమలు చేసి చూపిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 29, 30వ వార్డుల్లో సీపీఐ, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని, పేదవాళ్లు బాగుపడాలని ఇది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోతో రైతులు, యువకులు, మహిళలు, నిరుపేదలకు లబ్ధి చేకూర్చేలా రూపొందించారన్నారు. ఆరు గ్యారంటీ పథకాలతో పేదవారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, కాంగ్రెస్ గెలిచిన వెంటనే రూ.2లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని పేర్కొన్నారు. అర్హులకు రేషన్ కార్డులు ఇస్తారని, రైతులు, అన్నివర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. 30వ వార్డు హోలియ దాసరి కాలనీలో మురళీనాయక్, భూక్య ఉమను సత్కరించి కాలనీలోకి ఆహ్వానించారు. ఆడపడుచులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. హస్తం గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో టీఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ భూక్య ఉమా, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు పిండ్రాల రామదాసు, నర్ర శ్రావణ్, బోళ్ల భద్రయ్య, పడిశాల వెంకన్న, అజయ్, కుమార్, చరణ్, రాంబాబు, వినయ్ కుమార్, రాము, వంకాయల పాటి చిరంజీవి, రాజు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

మురళీనాయక్‌ను గెలిపించాలి

కేసముద్రం: మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ అల్లం రమ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎండి తాజుద్దీన్, బాలునాయక్ పాల్గొన్నారు.

టూరిస్టుల మాటలను నమ్మొద్దు

● మంత్రి సత్యవతి రాథోడ్


మహబూబాబాద్ రూరల్: మల్యాలలో మంత్రి సత్యవతి, శంకర్‌నాయక్‌ను సత్కరిస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్: ఎన్నికల సమయంలో వచ్చే టూరిస్టుల మాటలను నమ్మవద్దని, ఎవరికి ఓటు వేస్తే మన జీవితాలు బాగుపడతాయో వారికి ఓటు వేయాలని రాష్ట్ర, గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ మండలంలోని ఉమ్మడి మల్యాల గ్రామంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌తో కలిసి మంత్రి సోమవారం ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమైందని, శంకర్ నాయక్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశాడన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు, కాంగ్రెస్‌కు ఓటు వేసిన కర్ణాటక ప్రజల పరిస్థితి అలాగే ఉందన్నారు. కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో విద్యుత్, సాగు, తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడ్డామని, సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చే మూడు గంటల విద్యుత్ కావాలా కేసీఆర్ అందించే 24 గంటల విద్యుత్ కావాలో తేల్చుకోవాలన్నారు. అనంతరం కంబాలపల్లి గ్రామంలో శంకర్ నాయక్ ప్రచారం చేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రచారంలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, జెడ్పీ కోఆప్షన్ మహబూబ్ పాషా, జెడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఎంపీటీసీ భద్రిచంద్రు, సర్పంచులు కుమారివెంకన్న, సంద ఈరన్న, మీరాదామునాయక్, లక్ష్మిరామచందర్, భూక్య వినోద రమేష్, అజ్మీరా ప్రియాంక, వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ఓటర్లను కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 6,7,16,23,24,35 వార్డుల్లో సోమవారం చైర్మన్‌తోపాటు బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మానుకోట గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో శంకర్‌నాయక్ తనయుడు సూర్య చంద్ర తన తండ్రిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు మార్నేని వెంకన్న, చిట్యాల జనార్దన్, యాదగిరిరావు, ఎలేందర్, రంజిత్, వెంకట్రాం, కౌన్సిలర్ మార్నెని శ్రీదేవి రఘు, తదితరులు పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి గ్రామంలో మాట్లాడుతున్న శంకర్ నాయక్

వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు


మహబూబాబాద్ రూరల్: రామలింగేశ్వరస్వామి ఆలయంలో..


గూడూరులో శివపార్వతుల కళ్యాణం..


దోర్నకల్: శివాలయంలో పూజలు

సాక్షి నెట్‌వర్క్: శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి పూజలు వైభవంగా జరిగాయి. సోమవారం వేలాది మంది భక్తులు భక్తి ప్రపత్తులతో శివున్ని దర్శించుకుని పూజలు చేసి తరించారు. ఉదయాన్నే 5 గంటలకు కుటుంబ సమేతంగా శివాలయం చేరుకున్న మహిళలు 365 వత్తుల చొప్పున దీపాలు వెలిగించారు.మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తుల రద్దీతో ఆలయాలు శివనామస్మరణతో మారుమోగాయి, గూడూరు మండల కేంద్రంలోని సనాతన శివాలయంలో శివ పార్వతుల కల్యాణంతో పాటు లక్ష దీపోత్సవ వేడుకలను అత్యంత కనుల పండువలా నిర్వహించారు.

అవకాశం ఇవ్వండి.. రుణం తీర్చుకుంటా

● బీఆర్‌ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్


ప్రచారంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్, పక్కన ఎంపీ కవిత

మరిపెడ రూరల్: ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి.. మరింత సేవ చేసి మీ రుణం తీర్చుకుంటా అని డోర్నకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఎన్నికల్లో భాగంగా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం, గాలివారిగూడెం, అమృతండా, దారావత్‌తండా, పురుషోత్తమాయగూడెం, బీచ్ రాజ్‌పల్లి గ్రామాల్లో రెడ్యానాయక్ సోమవారం ప్రజాఆశీర్వాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా సమావేశాల్లో రెడ్యానాయక్ మాట్లాడుతూ.. మూడు గంటలు వచ్చే కాంగ్రెస్ కావాలా.. 24 గంటలు కరెంట్ ఇచ్చే బీఆర్‌ఎస్ ప్రభుత్వం కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. నేను లోకల్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు సేవ చేస్తానన్నారు. కానీ నాన్ లోకల్ అభ్యర్థి రాంచంద్రునాయక్‌ను గెలిపిస్తే మీ పరిస్థితి అధోగతేనన్నారు. మీ అమూల్యమైన ఓటు బీఆర్‌ఎస్‌కు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మరిపెడ మున్సిపాలిటీలో నవీన్‌సార్ గెస్ట్ హౌజ్ నుంచి రాజీవ్‌గాంధీ చౌరస్తా వరకు ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో భాగంగా ఎంపీ కవిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మా నాన్నను గెలిపించండి.. మీకు ఐదేళ్లు సేవకుడిగా పనిచేస్తాడన్నారు. కార్యక్రమంలో నాయకుడు నూకల నరేష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, రామడుగు అచ్చుత్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ గుగులోతు సింధూర, నాయకురాలు హరితమ్మ, మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, జర్పుల కాలునాయక్, గుగులోతు రాంబాబు, తేజావత్ రవీందర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, నారెడ్డి సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

జోరు పెంచిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు


బడే నాగజ్యోతి గెలవాలని పూజలు చేస్తున్న మహిళా కార్యకర్తలు


సమావేశంలో మాట్లాడుతున్న నెమలి బాలకృష్ణ

● బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలని మహిళలు ప్రత్యేక పూజలు

గోవిందరావుపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం తారస్థాయికి చేరింది. కార్యకర్తలు గ్రామ గ్రామాన, గడపగడపన తిరుగుతూ బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేసి తెలంగాణ గడ్డమీద ముచ్చటగా మూడో సారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మరల బీఆర్‌ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కితే ఇంకా ఎన్నో పథకాలు మన ముందు ఉంటాయని .. మరెన్నో అభివృద్ధి పనులు చేస్తారని వివరిస్తూ.. ప్రజలకు బొట్టు పెడుతూ సీనియర్ కార్యకర్త యాస పూలమ్మ ప్రచారం నిర్వహించారు. సోమవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మహిళా కార్యకర్తలు రామాలయం నందు కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని, తెలంగాణలో గులాబీ జెండా ఎగరాలని, ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతి అత్యధిక మెజారిటీతో గెలవాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బద్దం జయమ్మ, వనపర్తి దేవి, యానాల ఉపేంద్ర, మేడబోయిన కీర్తి, బద్దం ఉపేంద్ర, బురెడ్డి విజయ, కొల్లు బుచ్చమ్మ, ఏనుగు వెంకటమ్మ, లకావత్ వనజ తదితరులు పాల్గొన్నారు.

నాగజ్యోతిని గెలిపించాలి

ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని గెలిపించాలని తెలంగాణ దళిత ఐక్యత సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నెమలి బాలకృష్ణ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత రైతుల అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి హక్కులు కల్పిస్తామని బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ నేపథ్యంలో నాగజ్యోతికి తాము మద్దతిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో దళితులకు అన్యాయం జరిగిందని చెప్పారు. సమావేశంలో నాయకులు దుడపాక రాజేందర్, వేల్పుల శ్రీకాంత్, దర్శనాల సంజీవ, మంథని రాజేందర్, అమరాపు గాంధీ, బాబు, పసుల భద్రయ్య, యాకుబ్ పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను ఓడించండి

కేసముద్రం: ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ శక్తులను ప్రజలు ఓడించాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేసి చౌకగా అప్పజెప్పిందని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, నరసయ్య, సావిత్రి, వెంకన్న, జయరాజు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

గార్ల: మండలంలోని గుంపెళ్లగూడెం, మర్రిగూడెం గ్రామాలకు చెందిన 60 కుటుంబాలు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్‌ల సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. మర్రిగూడెం సర్పంచ్ భూక్యా బుజ్జి, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ నాయకత్వంలో వివిధ పార్టీలకు చెందిన వీరికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ భూక్యా రాందాస్, మూడు హరి, మోజీ, వీరన్న, ప్రవీణ్, చిన్న, రామ్‌సింగ్, ప్రసాద్, వినోద్, శంకర్ చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, రామచంద్రునాయక్, ఎంపీటీసీ రమేష్, ఉపసర్పంచ్ నలీం పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు స్వస్తి పలకాలి



నర్సింహులపేట/దంతాలపల్లి: రాష్ట్రంలో, డోర్నకల్‌లో కుటుంబపాలనకు స్వస్తి పలకాలని డోర్నకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మరిపెడలో జరిగే రేవంత్‌రెడ్డి సభకు వెళ్తుండగా మండల కేంద్రంలో జరిగిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించి కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు జినుకుల రమేష్, రాజశేఖర్, కదుదుల రామకృష్ణ, రజనీకాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తోట సురేష్, ఎంపీటీసీ జినుకుల అనురాధ, రఘురెడ్డి, శ్రీకాంత్, అనిల్, బిక్షం పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

గార్ల: రాష్ట్రంలో పార్టీ బలంగా ఉన్న 19 స్థానాల్లో పోటీ చేస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సోమయ్య కోరారు. సోమవారం గార్ల ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే ఈ ఎన్నికలను సీపీఎం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, సీపీఎం అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు అహర్నిషలు శ్రమించి వారి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో మండల కార్యదర్శి శ్రీనివాసరావు, కవిత, రాజారావు, వీరస్వామి పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ


ములుగు రూరల్: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క


గోవిందరావుపేట: ర్యాలీగా వస్తున్న సీతక్క, అశోక్

● ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

ములుగు రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల పంట రుణాలను రూ.2లక్షలను ఏకకాలంలో మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క అన్నారు. ఈ మేరకు మండలంలోని జాకారం, బండారుపల్లి, జీవింతరావుపల్లి గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన సీతక్కకు ప్రజలు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులు, గిరిజనేతరులు అనే బేధం లేకుండా అందరికి పోడు పట్టాలను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ప్రవీణ్‌కుమార్, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలబడతా..

గోవిందరావుపేట: కావాలని కొందరు అధికార పార్టీ నేతలు నా మీద దుష్ప్రచారం చేస్తున్నారని దమ్ముంటే నిరూపించాలని, ఎవరి భూములు లాకున్న చరిత్ర తనకు లేదని, సాగు చేసుకునే ప్రతి రైతుకు పట్టా బుక్కులు అందించి అండగా నిలబడుతా అని సీతక్క అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మచ్చాపూర్, చల్వాయి, గోవిందరావుపేట, పస్రా గ్రామాల్లో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సీతక్క హాజరై మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

ఎస్ఎస్‌తాడ్వాయి: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని నర్సింగాపూర్, ఇందిరానగర్, తాడ్వాయి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు దేవేందర్, జిల్లా సీనియర్ నాయకుడు రమేష్, సర్పంచ్ సునీల్, సాంబయ్య, లచ్చుపటేల్, సారయ్య పాల్గొన్నారు.

సీతక్కకు విశ్వబ్రాహ్మణుల మద్దతు

సీతక్కకు విశ్వకర్మ (విశ్వ బ్రాహ్మణ)లు మద్దతు తెలిపినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శివపెల్లి రాజేశం, అందె భాస్కరాచారి సోమవారం తెలిపారు.

సంక్షిప్త సమాచారం

హార్వెస్టర్ కిందపడి మహిళా రైతు మృతి

నెల్లికుదురు: హార్వెస్టర్ కిందపడి ఓ మహిళా రైతు మృతి చెందింది. ఈ ఘటన సోమవారం ఇనుగుర్తి మండలం మీఠ్యాతండాలో జరిగింది. తండాకు చెందిన బానోతు లక్ష్మి (55) తన పెద్దకుమారుడు హార్వెస్టర్‌తో వరి పంట కోయిస్తుండగా వ్యవసాయ క్షేత్రానికి వెళ్లింది. ఈ క్రమంలో హార్వెస్టర్ వెనుక నుంచి వస్తూ టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబీకు ఘటనా స్థలికి చేరుకుని బోరున విలపించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కురవి: మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి బాదావత్ రమేష్(41) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కురవి ఎస్సై బి.గోపి సోమవారం తెలిపాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత శనివారం కురవి మండలం గుండ్రాతిమడుగు(విలేజి) శివారు పెద్ద తండా వద్ద రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో బంచరాయి తండాకు చెందిన బాదావత్ రమేష్ తీవ్రగాయాలై చికిత్సపొందుతూ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపాడు. మృతుడి భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, సోమవారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపాడు.

నాయకుల అరెస్టు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, సీపీఎం ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్యను టౌన్ పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరికి గాయాలు

కేసముద్రం: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని, ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని తాళ్ల పూసపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని క్యాంపుతండాకు చెందిన మంగు అనే వ్యక్తి మానుకోటకు వెళ్లి, తిరిగి ఇంటికి వస్తుండగా, ముడుపుగల్‌కి చెందిన మరో వ్యక్తి మానుకోట వైపునకు వెళ్తున్నాడు. ఈక్రమంలో తాళ్లపూసపల్లి సమీపంలో ప్రమాదవశాత్తు రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. మంగుకు అనే వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో, అతన్ని మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఓటుతో బుద్ధి చెప్పాలి

గార్ల: అభివృద్ధి పేరుతో పార్టీలు మారిన ఎమ్మెల్యే అభ్యర్థులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం గార్లలో రోడ్‌షో నిర్వహించిన ఇల్లెందు ఎన్‌డీ పార్టీ అభ్యర్థి మోకాళ్ల కృష్ణ ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

కాంగ్రెస్‌లో చేరిక

గంగారం: మండలంలోని మడగూడెం గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు యాప భూమయ్య, లక్ష్మణ్ రావు, సూరత్, యాప సదయ్య, జనగాం సతీష్, ఈసం పాపన్న, రామయ్యలతో పలువురు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, నాయకులు యాకయ్య, ఎంపీపీ సువర్ణపాక సరోజన, జెడ్పీటీసీ ఈసం రమ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలి

గార్ల: ఓటు అనే వజ్రాయుధంతో సరైన అభ్యర్థిని ఎంచుకొని ప్రజలు ఓటు వేయాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఇల్లెందు బీఎస్పీ అభ్యర్థి బాదావత్ ప్రతాప్ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు.

లక్ష తులసి అర్చన

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్‌లోని రుక్మిణీ సత్యభామసమేత శ్రీ వేణుగోపాలస్వామివారి పవిత్రోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు భక్తి శ్రద్ధలతో లక్ష తులసి అర్చన పూజను శోభాయమానంగా నిర్వహించారు.

శివలింగ క్షీరాభిషేకం

మహబూబాబాద్ రూరల్: కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం స్థానిక కేంద్రం నిర్వాహకులు బీకే.సుజాత ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రామచంద్రాపురం కాలనీలో సోమవారం శివలింగ క్షీరాభిషేకం ఏర్పాటు చేయగా భక్తులు దర్శించుకుని అభిషేకాలు చేశారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: కార్పొరేటీకరణకు వ్యతిరేకించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని టీపీఎఫ్ రాష్ట్ర నాయకురాలు రమాదేవి అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించాలని జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుగులోత్ కిషన్ నాయక్, సంజీవ, జనగం కుమారస్వామి, ఉప్పలయ్య, కొప్పుల రమేష్, వాసం వెంకన్న, భూక్య సత్యనారాయణ, గుంజె హన్మంతు పాల్గొన్నారు.

కోతుల సమస్య తీర్చండి.. ఓట్లు మీకే వేస్తాం


ఫ్లెక్సీతో రైతు దామోదర్

తాము కష్టపడి పండిస్తున్న వివిధ పంటలను కోతులు నాశనం చేస్తున్నాయని, ఈ సమస్య తీర్చిన మానుకోట, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకే ఓట్లు వేస్తామని కేసముద్రం మండలానికి చెందిన రైతు గుండు దామోదర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం 'నాయకులారా..! మా బాధను ఆలోచించిండి' పంట కన్నా కోతులే ఎక్కువగా ఉన్నాయంటూ జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఫ్లెక్సీ ఏర్పాటు చేసి తమ బాధను ఏకరువుపెట్టారు.

\- నెహ్రూసెంటర్